# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 21 | జూన్ | 2024 పేజీలు: 12


## నూతన చట్టాలపై పోలీసు శిక్షణా శిబిరం

### జిల్లా అధనపు ఎస్పి నాగేశ్వర రావు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 20(ప్రజాజ్యోతి):భారతీయ నాగరిక్ సురక్ష సంహిత,భారతీయ సాక్ష్య అధినీయం,భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలు 2023 పై ప్రతిఒక్కరికి పోలీసు కు శిక్షణ ఇవ్వడం లో భాగంగా జిల్లా అధనపు ఎస్పి నాగేశ్వర రావు అధ్వర్యంలో శిక్షణ శిభిరం నిర్వహించడం జరిగినది.చట్టాలపై పూర్తి అవగాహన,నైపుణ్యం ఉంటేనే వాటి అమలు సాధ్యమని,కోర్టుల్లో కూడా కేసులను గెలవచ్చు అని,నేరస్తులకు శిక్షలు అమలు చేయడం సాధ్యం అవుతుందని అదనపు ఎస్పి నాగేశ్వరరావు అన్నారు.సిబ్బంది అందరూ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## యోగ మానవాళికి గొప్ప వరం

### మెడిటేషన్ తో మానసిక ప్రశాంతత- ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు



నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి): యోగ, మెడిటేషన్ చేయడం వల్ల ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఉరుమట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గురువారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే యోగా కార్యక్రమాలు చేయించడం జరిగింది ఆసనాలు వేయించి మెడిటేషన్ చేయించారు. పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ రేపు జరగబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మన ఉరుమడ్ల ..మిగతా 2లో



## ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలి

### జిల్లా స్థాయి అధికారులకు దిశా నిర్దేశం అందరం టీమ్ గా పని చేసి ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరవేద్దాం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 20(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పథకాలు అమలులో ఎక్కడ కూడా రాజీ పడకుండా అర్హులైన ప్రతి ఒక్కరి అందేలా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు,వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు కలెక్టర్లు స్థానిక సంస్థలు సి. హెచ్.ప్రియాంక,రెవెన్యూ బి.ఎస్.లత లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పక్క ప్రణాళికతో పారదర్శకంగా పథకాలు అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామంలో చేరాలని అలాగే చేపట్టిన పనులు,చేపట్టవలసిన పనులపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి ఎలాంటి సమస్యలు ఉన్నా సత్వరమే పరిష్కరించాలని సూచించారు.ప్రతి అధికారి సిబ్బంది యొక్క పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని పేర్కొన్నారు.అదేవిదంగా ప్రతి పనిలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని సూచించారు.అదేవిదంగా జిల్లాలో పథకాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించారాదని తెలిపారు.మిషన్ భగీరథ సర్వే వేగవంతం చేయాలని తెలిపారు.సూర్యాపేట జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం తప్పక అమలు చేయాలని సూచించారు.సూర్యాపేట జిల్లాలో శాఖల వారీగా మండలవారిగా త్వరలో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని ..మిగతా 2లో

## బేకరీలలో నాణ్యతలేని ఫుడ్ అమ్మకాలు

### నిబంధనలకు విరుద్ధంగా కల్తీ ఆహారం అమ్మకాలు కల్తీ ఆహారం పదార్థాలు విక్రయాలు చేపడితే కఠిన చర్యలు ఫుడ్ సేఫ్టీ జిల్లా ఇంచార్జ్ అధికారి పి.స్వాతి

12



## 1 టౌన్, 2 టౌన్ పోలీసు స్టేషన్‌ల ఆకస్మిక తనిఖీ

### సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

2





## ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి

# అందేలా చూడాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జెడ్.పి.సి.ఈ.ఓ అప్పారావు,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,డి.పి.ఓ సురేష్ కుమార్,డి.ఈ.ఓ అశోక్,డి డబ్ల్యు ఓ జ్యోతి పద్మ,సి.పి.ఓ కిషన్, డి టి డి ఓ శంకర్,డి వై సీఈవో శిరీష,వివిధ శాఖల అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యోగ మానవాళికి గొప్ప వరం

మొదటి పేజీ తరువాయి...

పాఠశాలలో ఈ యొక్క యోగ కార్యక్రమాలు చేసుకోవడం చాలా సంతోషకరమని, మనసును తన ఆధీనంలోకి తీసుకురావడమే మెడిటేషన్ అన్నారు. వర్తమానంలో పొందే ఆనందం కూడా ఈ క్రియలో భాగమన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ద్వారా హ్యాపీనెస్ ప్రతి ఒక్కరికి అందించాలని దృరీడసంకల్పంతో ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్ చే వామప్, యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ యోగ మెడిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ఒత్తిడిని పారదోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని



పెంపొందిస్తుంది అన్నారు. దీని ద్వారా ధ్యానం మరియు ఉచ్ఛ్వాస నిశ్వాసలను చక్కగా పొందుతారు. శారీరక మరియు మానసిక బలహీనత నుండి విముక్తి చెందుతారన్నారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొనే శక్తి యోగ, మెడిటేషన్లకు ఉన్నదని, విద్యార్థులు చదువులలో రాణించాలంటే ప్రతినిత్యం యోగా మెడిటేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు స్వామి, కృష్ణమూర్తి, నాగయ్య, కృష్ణ, జహీసా బేగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొనేటి యాదగిరి, చెరుకు సైదులు, మేడ బోయిన శ్రీను, కురుపాటి లింగయ్య, గంగాపురం వెంకన్న, గుత్తా రవీందర్ రెడ్డి, బొడ్డు శ్రీను, పట్ల జనార్ధన్, సత్యనారాయణ దినేష్ శ్రీను స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధరణి, మీసేవ, రాష్ట్ర ప్రజావాణి, రెవెన్యూ సమస్యలపై ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్ష

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 20 (ప్రజా జ్యోతి):గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతతో కలిసి రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని పనిని అంకిత భావంతో చేయాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ అంశాలతో పాటుగా ప్రజ లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు చొరచూపాలన్నారు.పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ..మిగతా 2లోవెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రజావాణిలో శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి రెవెన్యూ డివిజన్ నందు రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రెవెన్యూ అధికారులు వారి లాగిన్ లో ఉన్న అన్ని పిటిషన్లను పెండింగ్లో ఉంచుకోవద్దని కలెక్టర్ తెలిపారు.ప్రతివారం రెవెన్యూ అంశాలపై నివేదిక అందజేయాలని కలెక్టర్ సూచించారు.తాసిల్దారుల వారిగా కార్యాలయాల్లో ఉన్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.తాసిల్దార్లు ధ్రువపత్రాల విషయంలో వెంటనే పరిశీలించి అందజేయాలని పెండింగ్లో ఉంచకూడదని కలెక్టర్ తెలిపారు.ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న తాసిల్దారులు కుల ఆదాయ ధ్రువపత్రాల విషయంలో వెంటనే అందజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలాల వారిగా పెండింగ్లో ఉన్న రెవెన్యూ సమస్యలపై కలెక్టర్ ఆర్డీవోలతో తాసిల్దారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు,కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాస్,సూర్యాపేట తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి,అన్ని మండలాలకు చెందిన తాసిల్దార్లు పాల్గొన్నారు.





# 1 టౌన్, 2 టౌన్ పోలీసు స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ

**సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి**

**పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలి**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

నల్లగొండ జూన్ 20(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి,సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతి భద్రతలు మరియు సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. జిల్లాలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్బి డి ఎస్ పి రమేష్, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి,1 టౌన్ సీఐ లు సత్యనారాయణ, 2 టౌన్ సిఐ డేనియల్ కుమార్, ఎస్బి సి.ఐ రాఘవరావు, ఎస్సైలు నాగరాజు, సందీప్ రెడ్డి, శంకర్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల ఎంపికలు

**ఈనెల 21 నుంచి 25 వరకు మండల స్థాయిలో ఎంపికలు**
**ఈనెల 28 న భువనగిరిలో జిల్లా స్థాయిలో ఎంపికలు**
**జిల్లా యువజన క్రీడల అధికారి కీసరి ధనంజనేయులు**



సంస్థాన్ నారాయణపురం, జూన్ 20, (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలోని మూడు ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో నాల్గవ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వం ప్రత్యేక విద్యార్థుల ఎంపికల కార్యక్రమాలను చేపట్టింది. ఇందుకుగాను విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించి ఎంపికలు చేస్తారు. ఈనెల 21 నుంచి 25 వరకు మండల స్థాయిలో మండల విద్యాధికారి ప్రకటించిన తేదీలలో ఎంపికలు నిర్వహిస్తారు. ఈనెల 28న భువనగిరిలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలుర పాఠశాలలో జిల్లా స్థాయి విద్యార్థుల ఎంపికల కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కీసరి ధనంజనేయులు ప్రకటించారు. రాష్ట్రంలోని హాకీంపేట్ ,కరీంనగర్, ఆదిలాబాద్ లలో నీ మూడు క్రీడా పాఠశాలల్లో 40 మంది విద్యార్థుల చొప్పున ఎంపికలను నిర్వహిస్తారు. ప్రతి పాఠశాలలో 20 మంది అబ్బాయిలు మరో 20 మంది అమ్మాయిలను ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే విద్యార్థులు 2015 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి 2016 ఆగస్టు 31 మధ్యలో జన్మించి ఉండాలన్నారు. ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్, మూడవ తరగతి కి సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్ట్ సర్టిఫికెట్ , జనన ధ్రువీకరణ పత్రము, 8 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒరిజినల్ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము విద్యార్థుల వెంట తీసుకొని ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనుంజయలు సూచించారు.

# ఘనంగా జానారెడ్డి జన్మదిన వేడుకలు



భువనగిరి,జూన్ 20 (ప్రజాజ్యోతి): మాజీ మంత్రి మరియు మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి డెలిగేట్ ఉమ్మడి నల్గొండ  జిల్లా డెవలప్మెంట్ కమిటీ మెంబర్,తంగళ్ళపల్లి రవికుమార్,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం తవన పడే జానారెడ్డి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్,ఎండి జలీల్ గుమిడెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ జూన్ 20 ( ప్రజా జ్యోతి): భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు కోదాడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చైర్ పర్సన్ సామినేని. ప్రమీల, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కౌన్సిలర్లతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలందించాలని భగవంతుడు వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మేనేజర్ రాబిన్, కౌన్సిలర్లు గంధం. యాదగిరి, షాబుద్దీన్, మదర్, కర్రి.సుబ్బారావు,పెండెం. వెంకటేశ్వర్లు, గుండెల. సూర్యనారాయణ, వెంపటి. మధుసూదన్, మైస. రమేష్,నెమ్మది. దేవమణి, యాదగిరి మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.





# మంత్రి ఉత్తమ్ జన్మదినం సందర్భంగా రక్తదానం

కోదాడ టౌన్ జూన్ 20 (ప్రజా జ్యోతి): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గోవిందా. నవీన్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.కాగా ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు క్రమశిక్షణతో బార్డర్లో దేశ రక్షణ కోసం సేవలందించి, నేడు సమాజం కోసం, ముఖ్యంగా ఈ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఆయన అభిమానులు ఆయన చూపిన బాటలో నడుస్తూ పదిమందికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. కాగా ఈ రక్తదాన శిబిరంలో20 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గోవింద. నవీన్,నరేష్, కౌన్సిలర్ గంధం. యాదగిరి,యూత్ ప్రెసిడెంట్ నిఖిల్, అమీర్, సుమన్, సాయి,మాతంగి.సైదులు, వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు



కోదాడ టౌన్ జూన్ 20 (ప్రజా జ్యోతి): కోదాడకు చెందిన వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో గురువారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పేదలకు అన్నదానం వస్త్రాలు దుప్పట్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఉత్తమ్ ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు.

# కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం

సంస్థాన్ నారాయణపురం, జూన్ 20, (ప్రజాజ్యోతి): ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం ద్వారా పేదలను ఆదుకుంటుందని ఎంపీపీ ఉత్తమ ప్రేమ్చందర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని 37 మంది లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంతో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సందర్భంగా ఎంపీపీ ఉమా ప్రేమ్చందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తమ వంతు సహాయం అందిస్తుంది అన్నారు. దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో  నులిపురుగుల దినోత్సవం అన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ ఎం కృష్ణ, ఎంపీటీసీలు బచ్చునగోనిగాలయ్య యాదవ్, ఈసం యాదయ్య, నర్రి నరసింహ, మర్రి వసంత, పి హెచ్ సీ డాక్టర్ జోష్నా, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్యశాఖ మార్చిలు దామోదర రాజనర్సింహ కు పాలాభిషేకం**
**వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ దశరథ్**



కోదాడ టౌన్ జూన్ 20 (ప్రజా జ్యోతి ): తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి అని వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ దశరథ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో టి వి విపి జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ వెలుగు కరుణాకర్ అధ్యక్షత వహించిన  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఫ్లెక్సీ లకు పాలాభిషేకం కార్యక్రమం లో ఆయన  పాల్గొని మాట్లాడారు. చాలా కాలం నుండి వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. వైద్య విధాన పరిషత్ ను రద్దు పరచి సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మార్చాలని, ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలని కోరుచున్నామని, రిక్రూట్మెంట్ అయినా కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని , ఐదు అంచెల స్థాయిలో ప్రమోషన్స్ కల్పించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో డి సి హెచ్ ఎస్ కార్యాలయం లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని, వైద్య విధాన పరిషత్ కు కేటాయించిన వైద్యశాలలకు , పడకల సంఖ్యను పెంచిన వైద్యశాలలకు క్యాడర్ స్ట్రెంగ్త్ ను ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. అన్ని క్యాడర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలని,317 వ జీవో కింద అలాట్మెంట్ అయినా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఈ సమస్యలు చాలా కాలం నుండి వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను వేధిస్తున్నాయి. ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం వల్ల ఉద్యోగులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పుడు వచ్చినటువంటి ప్రభుత్వము ఉద్యోగుల పట్ల సానుభూతితో సమస్యలు పరిష్కరించుటకు ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మాత్యులు చొరవ తీసుకొని మాకు న్యాయం చేస్తున్నందుకు మేమందరము వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, తొందర్లోనే ఈ అంశాలపై ప్రభుత్వం నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాము.మా పట్ల సానుభూతితో మా సమస్యలు పరిష్కరిస్తున్నందుకు ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మంత్రి కి  పాలాభిషేకం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత , హెడ్ నర్సు మంగమ్మ, ఇతర నర్సులు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సతీష్ , రమేష్ , శంకర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు వచ్చేలా చొరవ చూపాలి ఏరుకొండ రాము**



కొండమల్లేపల్లి,జూన్ 20, ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డిని కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్రికా విలేకరులు గురువారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగ కలిసి ఘనంగా సన్మానించారు. కొండమల్లే పల్లి మండల ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మండల ప్రజలకు సహాయ సహకారాలు అంది స్తున్నారని,మండల పత్రిక విలేకరుల కుటుంబాలకు కూడా నేనున్నానంటూ అభయమిస్తూ వస్తున్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు అడిగిందే తడవుగా గత మూడు సంవత్సరాలుగా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు చేస్తూ వస్తున్నారు.తాజాగ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను రెన్యువల్ చేశారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో అడిగినా సహకరించని నాయకులు ఉన్న రోజులు ఇవి, కానీ అడిగిందే తడవుగా ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మండల జర్నలిస్టు లకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించా రని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు వచ్చేలా చూడాలని ఈ సందర్భంగా ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి నంద్యాల వెంకటేశ్వర్లు,యండి మొయినుద్దీన్,చిలువేరు శ్రీధర్, చేపూరి కార్తీక్ ,పెద్దిశెట్టి మహేందర్,భూతరాజు ఆంజనేయులు,కుంభం గిరి గౌడ్ ,భూతరాజు సైదులు,యండి ఖదీర్, రమావత్ సేవ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ ఎర్నేని. కుసుమ, బాబు ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ జూన్ 20 (ప్రజా జ్యోతి): కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నేని. కుసుమ, వెంకటరత్నం బాబు,నెమ్మది.దేవమని, ప్రకాష్ బాబుల ఆధ్వర్యంలో గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, సామినేని ప్రమీల, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వంగవీటి.రామారావుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. మంత్రి ఉత్తమ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నెమ్మది. ప్రకాష్ బాబు, దేవమణి, చందు నాగేశ్వరరావు,లైటింగ్ ప్రసాద్, బాగ్దాద్, వంటి పులి. శ్రీను, ఎస్ దాని, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి,జూన్,20(ప్రజాజ్యోతి):మండలం లింగోటం గ్రామానికి చెందిన తల్లోజు నరసింహ చారి భార్య తల్లోజు ఈశ్వరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక అంగిరేకుల పాండు మాజీ సర్పంచి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. వారి వెంట ముఖ్య కార్యకర్తలు మారగోని శంకర్ ,జంగిటి సైదులు, నూనె వెంకటయ్య, గడ్డి శ్రీశైలం, దుబ్బ యాదయ్య, గజ్జల లక్ష్మయ్య, గోపు వెంకటయ్య, గోపు యాదయ్య, నూనె మల్లయ్య, నల్లగాసు ఎల్లయ్య, తల్లోజు వంశీ, మంటిపల్లి అంజయ్య, గీత హరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## నులి పురుగుల నివారణ అవగాహనతోనే సాధ్యం

**నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్బంగా ఆల్ బెండ జోల్ ట్యాబ్లేట్ లు పంపిణీ..**
**కొండమల్లేపల్లి మండలఎంపీపీ**



దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి: కొండమల్లేపల్లి ,జూన్ 20 ,ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూలిపురుగుల సమస్య వల్ల పిల్లల ఆరోగ్యం, విద్యపై తీవ్రమైన ముప్పు కలిగించవచ్చు అని వారు గుర్తు చేశారు. ఒక అధ్యయనం ప్రకారం వ్యాధి సోకిన పిల్లలు తమ చదువులపై దృష్టి పెట్టలేరు మరియు వారు తమ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడం చాలా కష్టంగా ఉంటుందని నిర్ధారణ అయింది కావున ప్రతి విద్యార్థి ఈ నూలి పురుగుల నివారణ మాత్రలు సేవించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ క్రిష్ణకుమారి, వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి,ప్రిన్సిపల్ రమణమ్మ ,హవిల్ కుమార్, రాణి, రవి , బ్లెస్సి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు, మందులు సరఫరా చేయాలి

**తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు**

ఆలేరు, జూన్,20 ( ప్రజా జ్యోతి): రైతులకు పత్తి, వరి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా సరఫరా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చీర బోయిన రాజయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేస్తామని, రైతు బీమా, వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని వాగ్దానం నేటికీ ఆచరణ నోచుకోలేదని అన్నారు. రైతు బంధు ఎన్ని ఎకరాలకు ఇస్తారని విషయంపై నిర్దిష్టమైన అవగాహన లేకపోవడంతో రైతులకు రైతుబంధు అందడం లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బర్మ బాబు, జిల్లా డివిజన్ నాయకులు కొమ్మిడి గోపాల్ రెడ్డి, చీర బోయిన కొమరయ్య, ఇక్కిరి కుమార్, సికిలం వెంకటేష్, ఓరుగంటి మైసయ్య, కుండే బీరు మల్లయ్య, వంగాల నరసింహారెడ్డి, పి వై ఎన్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ బర్మా సుజాత, గోవిందు, పరమేష్, కొమ్మిడి ప్రశాంత్ రెడ్డి తదితరులున్నారు.

## మండల ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి: ఏడిఏ రామారావు నాయక్

శాలిగౌరారం, జూన్ 20, (ప్రజా జ్యోతి): ఈ నెల 24 తేదీ నుంచి ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఏడిఏ రామారావు నాయక్ కోరారు. ఇంతకుముందు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రజావాణిలో ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడం కోసం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటలనుండి 2 గంటల వరకు ప్రజల నుండి వచ్చిన అర్జీలను తీసుకొని వాటికి రసీదులను అందజేస్తారని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రేఖల లక్ష్మయ్య, ఎంపీఓ పద్మ , డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ సత్తార్, మండల వ్యవసాయ అధికారి సౌమ్య శృతి , ఎంఈఓ నాగయ్య తో పాటు వివిధశాఖల అధికారులు , పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి జన్మ దిన వేడుకలు

**రక్తదానం చేసిన పార్టీ కార్యకర్తలు**



హుజూర్ నగర్ జూన్ 20(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి 63వ జన్మ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణం కేంద్రం లోని టౌన్ హాల్ నందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ యస్.వి ఫౌండేషన్ చైర్మన్ కుక్కల వెంకన్న, ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ సైదులు నాయక్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి దాదాపు 40 మంది రక్తదాతల సహాయంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా నిర్వాహకులు కుక్కల వెంకన్న తేజావత్ సైదులు నాయక్ మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి గా పదవి చేపట్టిన కొన్ని రోజులనే హుజూర్ నగర్ కోదాడ నియోజకవర్గాలలో కొన్ని వందల వేల కోట్లతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయుష్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో యరగాని నాగన్న గౌడ్ ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టంపల్లి మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మంజునాయక్,కాస్తా ల శ్రవణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్,ఆదేర్ల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు జక్కుల శంబయ్య, జక్కుల వీరన్న, మరియు నాయకులు సలిగంటి గణేష్,జక్కుల మల్లయ్య, తేజావత్ రవి నాయక్, అట్లూరి హరిబాబు, చిట్యాల అమర్నాథరెడ్డి,రామ్ రెడ్డి, బట్టు సోమయ్య, బంటు సైదులు, మాలోతు భీముడు నాయక్ ,బానోతు వినయ్, బెల్లంకొండ గురవయ్య, బానోతు గణేష్,పోతుల జ్ఞానయ్య, బెంజిమెన్ కోటమ్మ,చప్పిడి సావిత్రి, సౌదాసోత్ రవి నాయక్, అంగోత్ బాబు నాయక్,షేక్ ముస్తఫా, పాశం రామరాజు, కొల్లు రాము బానోతు శివ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివరణకై అల్బెండజోల్ మాత్రలు

**పోచంపల్లిలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం**
**మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్**
**వైద్యాధికారులు డాక్టర్. శ్రీవాణి**



భూదాన్ పోచంపల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూలు మరియు జూనియర్ కళాశాలలలో నులి పురుగు నివారన మాత్రలు అల్బెండజోల్ మాత్రలు పిల్లలకు మింగించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1 నుండి 19 సం, పిల్లలు 8595 మందిని గుర్తించడం జరిగింది. ఈ రోజు హాజరు కాని పిల్లలకు 27వ తేదీన మాత్రలు మిగించడం జరుగుతుంది అని తెలిపారు. మండల వైద్యాదికారి డాక్టర్. శ్రీవాణీ జూనియర్ కళాశాల పోచంపల్లిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమములో సూపర్ వైజర్ అరుందతి, ఆరోగ్య కార్యకర్తలు లక్షన్ బాబు, లత, మరియు ఆశా కార్యకర్తలు, పాఠశాలల ప్రదానోపాద్యోములు ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ మాత్రల పంపిణి



శాలిగౌరారం, జూన్ 20, (ప్రజా జ్యోతి): పిల్లలకు సోకే వ్యాధుల పట్ల తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని శాలిగౌరారం మండల వైద్యాధికారి ఏకే సూర్య శిల్ప కోరారు. గురువారం రోజు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులి పురుగుల నివారణ మాత్రలను డాక్టర్ సూర్య శిల్ప విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ ఈ సందర్భంగా సూర్య శిల్ప మాట్లాడుతూ.. ఒక సంవత్సరం నిండిన వారి నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారు ఈ నిలుపురుగుల నివారణ మాత్రలను తీసుకోవాలని, నులిపురుగుల వలన ఆకలి మందగించి శరీర పెరుగుదల తగ్గుతుందని, తద్వారా విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జోగు సైదమ్మ శ్రీనివాస్, వైద్య సిబ్బంది వెంకటేశం, రాములమ్మ , మొలుగురి భాస్కర్, అంగన్వాడీ టీచర్ టేకుల సంధ్య , ఆశా వర్కర్ గుణవతి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్లో పిల్లలను చేర్పించండి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ తిప్పర్తి రాధా**

కొండమల్లేపల్లి,జూన్ 20 ,ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి సెక్టార్ పరిధిలోని పెండ్లిపాకల అంగన్వాడి సెంటర్లో బడిబాట కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాలు నుండి ఐదు లోపు ఉన్న ప్రతి పిల్లలని అంగన్వాడీ సెంటర్ లలో చేర్పించాలని, అంగన్వాడీలో ప్రైవేటు బడులకు దీటుగా ఇంగ్లీషు బోధన మరియు బుక్స్ యూనిఫార్మ్స్ఇస్తున్నామని, పిల్లలు పోషణ లోపం లేకుండా వారి ఆరోగ్యము మానసిక శారీరక ఎదుగుదలను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఐసిడిఎస్ సూపర్వైజర్ తిప్పర్తి రాధా అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల పోషణ స్థితిని తెలుసుకున్నారు పోషణ స్థాయి తక్కువగా



ఉన్న పిల్లలకు మెరుగైన సేవలు అందిస్తూ వారికి అధిక పోషకాలు ఉన్న పౌష్టికాహారము అందిస్తామని ఐసిడిఎస్ సూపర్వైజర్ తిప్పర్తి రాధా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎన్ భారతమ్మ, కే శభ ఎన్ .విజయ, ఏ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ వైద్య కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 న నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్ర ప్రచార అధికారి గుత్తా కోటేశ్వర్ రావు తెలిపారు. ఉదయం 8.00 గంటలకు యోగా తో కార్యక్రమం ప్రారంభం అవుతుందని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల విద్యార్థులకు బుధవారం వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకునేలా ప్రతి ఏటా జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

# విద్యార్థినీ విద్యార్థులే దేశ భవిష్యత్తు

**జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు**



భువనగిరి,జూన్ 20 (ప్రజాజ్యోతి): గురువారం నాడు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వలిగొండ జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్య క్రమంలో ఆయన విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. విద్యార్థినీ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని,ఆరోగ్య పరిశుభ్రతను,పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటిం చాలని,అదే విధంగా ఆహారం తినేముందు,కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రపరు చుకో వాలని,గోర్లు ఎక్కువగా పెరగ కుండా,చూసు కోవాలని, ఎండలో ఆడ కూడదని,కాళ్లకు చెప్పులు లేకుండా బయటకు వెళ్ల కూడదని అన్నారు.నులి పురుగుల వలన శారీరక ఎదుగుదల తగ్గిపోవడం, రక్తహీనత ఏర్పడటం, చదువులో వెనుకబడిపోవడం, పాఠశాలకు హాజరు తగ్గిపోవడం,తరచూ అనారోగ్య సమస్యలు రావడం జరుగు తుందని అన్నారు.ప్రతి సంవత్సరం రెండు సార్లు ఆల్బెండేజాలు మాత్రలను పిల్లలు తప్పకుండా వేసుకో వాలని తెలుపుతూ తల్లి దండ్రులు తమ పిల్లలు మాత్రలు వేసుకునేలా చూడాలని కోరారు.జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాపారావు మాట్లాడుతూ,ప్రతి పిల్లవాడు తప్పకుండా మాత్రలు వేసు కోవాలని, అనారోగ్యంగా ఉన్న పిల్లలు మాత్రలు వేసుకో కూడదని తెలిపారు.జిల్లాలో 1,57,436 మంది పిల్లలను అర్హులుగా గుర్తించడం జరిగింది ,వీరిలో ఈరోజు సాయంత్రం వరకు 1,44,841మంది పిల్లలు (92 శాతం) మాత్రలు వేసుకున్నారని తెలిపారు.ఏదైనా కారణము చేత మాత్రలు మింగని పిల్లలను 27వ తేదీ నాడు తప్పకుండా మాపాప్ రౌండ్ లో వేసు కోవాలని కోరారు.ఉపా ధ్యాయులు తప్పకుండా ప్రతి విద్యార్థి మాత్రలు మింగేటట్లు చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఉప వైద్యా ధికారి డాక్టర్ యశోద,డిఐఓ వంశీకృష్ణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్,డాక్టర్ స్వర్ణ లత పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేని 16 వాహనాల సీజ్

కొండమల్లేపల్లి, జూన్ 20, ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పలు ద్విచక్ర వాహనాలు నంబర్ ప్లేట్ లు లేకుండా తిరుగుతుండగా పోలీసులు సీజ్ చేశారు. ద్విచక్ర వాహనానికి ముందు, వెనుక ప్రాంతంలో నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 16 వాహనాలను సిఐ ధనుంజయ ,ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ ధనుంజయ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఖచ్చితంగా తన వాహనానికి వెనుకా, ముందు ప్రాంతాల్లో నంబర్ ప్లేట్ ను క్లియర్ గా కనిపించేటట్లు వేసుకోవాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు ఖచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. వాహనాల తనిఖీలు నీరంతరంగా కొనసాగుతుందని అన్నారు.




# నీట్ లో అవకతవకలను నిరసిస్తూ ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి ): జాతీయస్థాయిలో నిర్వహించే నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆరిఫ్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌక్ వద్దకు చేరుకున్న విద్యార్థి సంఘం నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించే నీట్ పరీక్షల్లో ఒకరోజు ముందే బీహార్ కు చెందిన అమిత్ ఆనంద్ అనే వ్యక్తి పేపర్ లీక్ చేసి,దానిని 30 లక్షలకు పలువురు విద్యార్థులకు అమ్మినట్లు స్వయంగా ఒప్పుకున్నాడని, దీనిని సుమోటోగా స్వీకరించి నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రం ముందుగానే లీక్ కావటం వలన అర్హత లేని వారు లబ్ధి పొందుతారని, ప్రతిభ గల విద్యార్థుల భవిష్యత్ అంధకారంలోకి పోతుందని అన్నారు. ప్రశ్నాపత్రం లీక్ కావటం పట్ల అధికారుల డొల్లతనం బయటపడిందని అన్నారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరి ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షుడు చందాల శ్రీకాంత్ కుమార్, రొమాన్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడువెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రాన్,గౌస్, బొంగర్ల వినోద్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కొరకు ఎంపిక పరీక్షలు

### ఎంఇఓ పి.నాగవర్ధన్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ లో 4వ తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయి ఎంపిక పరీక్షలు జూన్ 22వ (శనివారం) జడ్పీ హెచ్ఎస్ పోచంపల్లిలో నిర్వ హిం టచనున్నట్లు ఎంఇఓ పి.నాగవర్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు 4వ తరగతిలో ప్రవేశం కొరకు 1-9-2015 నుండి 31-8- 2016 మధ్య పుట్టిన వారు అర్హులు. అలాగే దొడ్డి కాళ్ళు, ఫ్లాట్ ఫీట్, వెన్నెముక వంగిన వారు, గుండె సంబంధ వ్యాధిగ్రస్తులు, బౌ లెగ్స్ వున్నవారు అనర్హులుగా తెలిపారు. సామర్థ్య పరీక్షలు ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి,30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్లు రన్నింగ్, 6 -10 మీటర్ల షటిల్ రన్, మెడిసన్ త్రో బాల్, వర్టికల్ జంప్, ఫ్లెక్సీబిలిటీ టెస్ట్, ఎంపిక కు వచ్చే విద్యార్థులు 2ఫొటోస్, ఆధార్ కార్డు, స్కూల్ నుండి బోనాఫైడ్ సర్టిఫికెట్,3వ తరగతి పాస్ సర్టిఫికెట్, వెంట తెచ్చుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఇఓ పి. నాగవర్ధన్ రెడ్డి, స్థానిక పాఠశాల పిడి. భావన, పిఈటీలు శ్రీదేవి, కవిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 22న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి): ఈనెల 21న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఉన్నందున నల్గొండ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆదేశాల మేరకు 21 వ తేదీ నిర్వహించాల్సి ఉన్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 22 కు మార్చినట్లు జిల్లా పరిషత్ ముఖ్యకారణ నిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల జిల్లా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇతర సభ్యులు ఈ నెల 22వ తేదీ ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటలు వేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

సంస్థాన్ నారాయణపురం, జూన్ 20, ( ప్రజాజ్యోతి) : ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలను సాగు చేస్తే రైతులకు లాభాలు వస్తాయని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని పలు గ్రామాలలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించారు. ఆయిల్ ఫామ్ తోటల మధ్యన కంది, పెసర, మినుము, కూరగాయల సాగు వంటి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. దీనితో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు. అనంతరం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమారాణి, రైతులు పాల్గొన్నారు.



# చిరుమర్తి లింగయ్య చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మరు

### కెసిఆర్ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదు

### మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు







నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా నకిరేకల్ లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలను తప్పు బట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను వందకు వంద శాతం అమలు చేస్తుందని వారు తెలిపారు. చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ పార్టీపై చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నాడని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఎన్నికల్లో కెసిఆర్ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బ్రాహ్మణ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, పిలాయిపల్లి కాల్వ, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు రాలేదో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి కాలేదని 10 సంవత్సరాలలో మీరు ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని వారు ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన పద్ధతి మార్చుకోవడం లేదని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మీద మాట్లాడే నైతిక హక్కు చిరుమర్తి లింగయ్యకు లేదని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతోటే చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యే అయ్యాడని ఆ సంగతి మర్చిపోవద్దని వారు హెచ్చరించారు.

## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీని అరికట్టడంలో ఎంఈఓ విఫలం అంటూ ధర్నా



మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా ఫీజులు వసూలు చేస్తున్నా,అత్యధిక ధరలతో పుస్తకాలను అమ్ముతున్నప్పటికీ, వాటిని నియంత్రించడంలో మిర్యాలగూడ ఎంఈఓ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ నిరసనగా పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీస్ ముందు శాంతియుత ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్ రాజు,చిలుముల కొండలు, ఉప్పతల్ల మహేష్ లు మాట్లాడుతూ ఎంఈఓ విధులలో భాగంగా ప్రతి ప్రైవేట్ పాఠశాలల ఆవరణలో వారు వసూలు చేసే ఫీజుల వివరాలు, ఆ స్కూల్ యొక్క గవర్నింగ్ బాడీ వివరాలు,అధ్యాపకుల యొక్క విద్యార్హత వివరాలు డిస్ప్లే అయ్యే విధంగా ఏర్పాటు చేసే బాధ్యత ఎంఈఓ పై ఉన్నప్పటికీ ఆయన విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు,ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాల వారు ప్రతి విద్యా సంవత్సరం తరగతుల వారిగావసూలు చేసే ఫీజుల వివరాలు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు చేరే విధంగా కార్యచరణ చేపట్టాలని కోరారు, అనుమతులు లేని హాస్టల్స్ నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని, ఆహాస్టళ్ళలో చదివే విద్యార్థిని,విద్యార్థులకు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు,ఏదైనా జరిగితేనే తప్ప ఎంఈఓ స్పందించరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్,గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్,హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ జెండా... పేదలకు అండ..

### స్వర్గీయ బింగి అంజయ్య గౌడ్ స్థూపం వద్ద నివాళులర్పించిన టీడీపీ నాయకులు

### టిడిపి జండాను ఆవిష్కరించిన జాతీయ అధ్యక్షుడు బక్కిని నరసింహులు





చౌటుప్పల్ జూన్ 20( ప్రజా జ్యోతి ) తెలుగుదేశం పార్టీ జెండా పేదలకు అండ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు బక్కిని నరసింహులు అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం, అల్లాపురం,పీపల్ పహాడ్, కొయ్యలగూడెం గ్రామలలో మునుగోడు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన టిడిపి జండా పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా బక్కిని నరసింహులు ముఖ్యఅతిథిగా హాజరై అల్లాపురం లో టిడిపి జండా ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అభ్యుదయభావాలు, సమసమాజ సిద్ధాంతాలతో, సంస్కరణలతో తెలంగాణ ప్రాంతం పై తనదైన ముద్ర వేశారాన్నారు. అనంతరం దేవలమ్మ నాగారం, పీపల్ పహాడ్, కొయ్యలగూడెం గ్రామాలలో బడుగు లక్ష్మయ్య టిడిపి జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు దేవలమ్మ నాగారం లో టీడీపీ సీనియర్ నాయకుడు స్వర్గీయ బింగి అంజయ్య స్థూపం వద్ద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టిడిపికి అంజయ్య చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చే నాటికి ఆంధ్ర ప్రాంతంలో మునసబు, కరణాలు... తెలంగాణలో పటేల్, పట్వారీలు గ్రామీణ ప్రాంతాలను తమ గుప్పిట పెట్టుకుని ప్రజలను శాసించేవరన్నారు. ఎన్టీఆర్ ఆ వ్యవస్థలను రద్దుచేయడంతో బడుగులకు స్వేచ్ఛ దొరికింది. వారందరినీ ఎన్టీఆర్ రాజకీయాలలోకి ఆహ్వానించి ప్రోత్సహించారు చెప్పారు. ఫలితంగా తెలంగాణలో బీసీ, దళిత నేతలు రాజకీయాల్లో రాణించారని పేర్కొన్నారు. టిడిపి తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందుతున్న, వివిధ పార్టీలో ఉన్న నాయకులు తిరిగి టిడిపి పార్టీలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య,చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్, దేవలమ్మ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేంద్ర చారి, జక్క మోహన్ రెడ్డి, అల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, పీపల్ పహాడ్ గ్రామశాఖ అధ్యక్షుడు నూనె వెంకటేశం, కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి కుమార్, నల్ల పర్వతాలు యాదవ్,పాశం రఘుపతి, బింగి మహేష్, పోలోజు గోవింద చారి,యాట వెంకటేష్, సుంకరి అంజయ్య,తడక కోటేశ్వర్,గోగినేని కృష్ణ తేజ,సిలివేరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్బెండ జోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపీపీ

తిరుమలగిరి జూన్ 20 (ప్రజా జ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ డే సందర్భంగా మండల పరిధిలోని అంగన్వాడీ , ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మరియు జూనియర్ కాలేజ్ లోని 1 నుండీ 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండ ల్ 400 %ఎస్త్ర% మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొండ ప్రాథమిక పాఠశాల యందు మండల పరిషత్ అధ్యక్షురాలు నెమురుగొమ్ముల స్నేహ లత,





మునిసిపాలిటీ పరిదీలోని జ్యోతి రావు పూలే పాఠశాల యందు మునిసిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు పాల్గొని మాత్రలు పంపిణీ చేశారు. డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తీ గత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలి సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత బడినపడి తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఈ అల్బెండా జోలె మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి ఈ మాత్రలు తిసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రామ దుర్గ,%వీజుూ% శాంతయ్య రెడ్డి,%జనూ% మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, ప్రిన్సిపాల్ వాసి రెడ్డి లక్ష్మీ,డాక్టర్ సమత రాణి,అశోక్ రెడ్డి, లలిత,నర్సింహా రెడ్డి,విజయ్,అరోగ్య సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంక్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

### తమ ప్యానెల్‌ను ఆశీర్వదించాలి

### చైర్మన్ అభ్యర్థి తడక రమేష్



భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి): ఈనెల 21న జరగనున్న దీ పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో తమ ప్యానెల్ ను ఆశీర్వదించి గెలిపిస్తే అర్బన్ బ్యాంకు సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని బ్యాంక్ చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ అన్నారు. గురువారం రోజున అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ తన ప్యానల్ సభ్యులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఓటర్ ను మర్యాదపూర్వకంగా కలుస్తూ బ్యాంక్ ఎన్నికల్లో తనకు తన ప్యానల్ సభ్యులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ సభ్యులు కొంగరి వెంకటేష్,ఏలే హరి శంకర్, కొండమడుగు ఎల్లస్వామి, విడం జయప్రకాష్, కర్నాటి భార్గవి రాపోలు వేణు, కడివేరు కవిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాహితీ అవార్డు అందుకున్న కొత్త బాలరాజ్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం, జూన్ 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు కొత్త బాల్రాజ్ గౌడ్ తెలంగాణ సాంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్ జర్నలిస్ట్ జాతీయ అవార్డును పొందారు. పలు పత్రికలు, వార్త ఛానల్ ల లో గత 25 ఏళ్లుగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలకు గాను ఇటీవల తెలంగాణ సాంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ చైర్మన్ గౌరీశంకర్ ఆధ్వర్యంలో వరంగల్లో కొత్త బాల్రాజ్ గౌడ్ ను సన్మానించి అవార్డును బహుకరించారు. గతంలోనూ రవీంద్రభారతిలో చత్రపతి శివాజీ మహారాజ్ జాతీయ రైటర్ అవార్డు పొందారు. గోవా రాష్ట్రంలో ఇంటర్నేషనల్ జాతీయ అవార్డును పొందారు. పలు సేవ రంగాలకు చెందిన వ్యక్తులను ఎంపిక చేసి గౌరవించి సన్మానించి ఈ సంస్థ



అవార్డులను బహుకరిస్తుంది. అందులో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కొత్త బాలరాజు గౌడ్ అవార్డును అందుకున్నందుకు రాజకీయ నాయకులు ,ప్రజలు అభినందనలు తెలిపారు.

# ప్రతి ఒక్క వాహనానికి నెంబర్ ప్లేటు తప్పనిసరి ఉండాలి

### వాహనాల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### నార్కట్ పల్లి సిఐ కే. నాగరాజు, చిట్యాల ఎస్ఐ డి. సైదా బాబు

### నెంబర్ ప్లేటు లేని 11 వాహనాలను సీజ్ చేసిన పోలీసులు



చిట్యాల జూన్ 20(ప్రజాజ్యోతి): జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో నార్కట్ పల్లి సీఐ కే. నాగరాజు, చిట్యాల ఎస్ఐ డి. సైదా బాబు ఆధ్వర్యంలో వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా ఉన్న వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై మాట్లాడుతూ ఈ తనిఖీలో 11 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీ నిరంతరంగా జరుగుతుంది. వాహనదారులు ప్రతి ఒక్కరూ మీయొక్క వాహనాల నెంబర్లు సరిగ్గా లేనివి, అసలు లేనివి, సరైన నెంబరు జాగ్రత్త పడాలని తెలిపారు. వాహనాల పట్ల అశ్రద్ధ వాయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ తనిఖీలో ఎస్సై -2 లింగయ్య, ఏఎస్ఐ జానారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# అంగన్వాడీ టీచర్ల సేవ గొప్పది

### అంగన్వాడిలో చదివిన పిల్లలను ఉన్నత స్థాయిలో చూడాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 20(ప్రజాజ్యోతి):అంగన్వాడి సెంటర్లలో టీచర్ల ద్వారా పిల్లలకు ప్రాథమిక విద్య అందించడం వారు చేస్తున్న సేవలను కలెక్టర్ కొనియాడారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సూర్యాపేట జిల్లాలోని 70 మంది అంగన్వాడీ టీచర్లకు నూతన పూర్వ ప్రాథమిక విద్య పై జరుగుతున్న శిక్షణ తరగతులలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో టీచర్ల సేవ మరువలేనిదని అంగన్వాడీలో పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు చదువు పట్ల మక్కువ పెరిగేలా చేసి వారు ఉన్నత స్థాయికి చేరేలా నూతన పూర్వ ప్రాథమిక విద్య ను అందించి వారిలో మానసిక,శారీరిక భాష,సాంఘిక భావోద్వేగా భావాలను అభివృద్ధి పరిచె విధంగా వారి పాఠ్యప్రణాళికను రూపొందించుకొని ప్రీ స్కూల్ తరగతులు నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన టీచర్లు మండల స్థాయి మిగతా అంగన్వాడి సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించి,పిల్లలకు నూతన పూర్వ ప్రాథమిక విద్య అందించేలా చర్యలు పేర్కొన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ సిడిపిఓలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ



నడిగూడెం, జూన్ 20, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల డిప్యూటీ తాసిల్దార్ గా హేమలత బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. మట్టంపల్లి మండలంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు.

# ఎల్-2, ఎల్-3 కాలువకు సీసీ లైనింగ్ ఏర్పాటు చేయాలి

### చిలుకూరులో ఎమ్మెల్యే పద్మావతికి వినతి పత్రం అందజేస్తున్న పలువురు నాయకులు

చిలుకూరు జూన్ 20 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ముక్త్యాల కాలువ ఎల్-2 ఎల్-3 కాలువకు సీసీ లైనింగ్ ఏర్పాటు చేయాలను కోరుతూ స్థానిక టిడిపి నాయకులు పలువురు బుధవారం రాత్రి చిలుకూరు గ్రామం కు వచ్చిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా



పలువు నాయకులు మాట్లాడుతూ కాలువ పరిధిలో 1500 నుండి 2000 ఎకరాలు ఉన్నాయని 600 మంది రైతులు ఉంటారని తెలిపారు. రైతులకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండా సోమయ్య, కొల్లు సత్యనారాయణ, మస్తాన్, సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నులి పురుగుల మందుల పంపిణీ

**చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగులు వేస్తున్న ఎంపీడీవో గిరిబాబు, హెచ్ఎమ్, వైద్య సిబ్బంది**

చిలుకూరు జూన్ 20 (ప్రజా జ్యోతి): మండల వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంను చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీడీవో గిరిబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నులిపురుగుల మందులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, గుజ్జుల నర్సిరెడ్డి, డాక్టర్ ప్రియాంక, సిహెచ్ఓ వినోద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం



నాగారం జూన్ 20 ప్రజా జ్యోతి: నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీతుంగతుర్తి డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్ అన్నారు. నాగారం మండల కేంద్రం లో చీమల వెంకన్న యాదవ్ వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమం ను మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ,కోతుల, బెడదలేద అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు తో పాటు పలువురు రైతులు పాలుగోన్నారు.

## గోపాల్, మోతిలాల్, సుబ్బారావు ల ఆధ్వర్యంలో

# మంత్రి ఉత్తమ్ పుట్టినరోజు వేడుకలు

**కస్తూరిబాయ్ పాఠశాలలో దుప్పట్లు పంపిణీ**





పాలక వీడు, జూన్ 20(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం నాగిరెడ్డిగూడెం గ్రామం లోని కస్తూరిబాయ్ పాఠశాలలో గురువారం రోజున మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 63 వ పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ లు పాఠశాలలో చదువుకునే విద్యార్థినిలచే కేక్ కట్ చేయించారు. విద్యార్థినిలకు స్వీట్లు పంచిపెట్టి సుమారు 30 వేలరూపాయల విలువ గల దుప్పట్లు పంపిణీ చేశారు, ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ జడ్పిటిసి సహకారంతోటి ఇరువురం కలిసి స్కూల్లో ఉన్న బాలికలకు బెడ్ షీట్ ఇవ్వడానికి వచ్చామని, తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం పాఠశాల తెరిచిన మొదటిరోజే పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వటం జరిగిందని,గతంలో ఎప్పుడో పుస్తకాలు ఇస్తే అప్పటి దాకా పుస్తకాలు ,నోట్ పుస్తకాలు లేక పేద ప్రజలు అప్పులు తీసుకొచ్చి పుస్తకాలు కొనుక్కునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని ఆలోచనతో ప్రతి పాఠశాల రీఓపెనింగ్ మొదటి రోజునే ఇవ్వటం జరుగుతుందని అన్నారు,. అందరూ మంచిగా చదువుకుని పాఠశాలకు, టీచర్లకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థినిల కు చెప్పారు ,పాలకీడు మండలంలో ఉన్న అన్ని పాఠశాలలో కన్నా ఈ కస్తూరిబాయ్ పాఠశాలలోనే పదవ తరగతిలో 9.5 జిపి మార్కులు వచ్చాయని అన్నారు, ఈ పాఠశాల ప్రహరీ గోడకు నేను, జడ్పిటిసి మోతీలాల్ తో కలిసి మంత్రి గారికి విషయం చెప్పి శాంక్షన్ చేపిస్తామని అన్నారు, పాఠశాలలో బుక్స్ పెట్టుకోవడానికి ఇబ్బందిగా ఉంది రాకర్స్ ఇప్పించలని టీచర్స్ అడగడంతో,ఎంపీపీ గోపాల్ నాయక్, జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ లు వారు సొంత ఖర్చులతో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల,పరిసర గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల టీచర్లు , విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ పుట్టినరోజు సందర్భంగా దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన త్రిమూర్తులు





పాలక వీడు, జూన్ 20(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ దర్గాలో హుజూర్నగర్ శాసనసభ్యులు, భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి 63 వ పుట్టినరోజు సందర్భంగా పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు,ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జడ్పిటిసి బుజ్జి మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో జాన్ పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు చేయించి అనంతరం కేక్ కట్ చేసి, పేదలకు స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావు, ఎంపీటీసీలు నీమానాయక్, ఉపేందర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారావు, అందే రాజు, జిల్లా కార్యదర్శి బానోత్ సైదా, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, బిసి సెల్ నాగయ్య, యస్ టి సెల్ నాగరాజు, మైనారిటి నాయకులు యస్ కే సైదులు, షైనావాలి,అల్లాఉద్దీన్, బొత్తలపాలెం గ్రామ శాఖ కార్యదర్శి అత్తి రాంబాబు,జాన్ పహాడ్ గ్రామకమిటి అధ్యక్షులు శ్రీనివాసరావు,శోభన్, కూరపాటి కోటయ్య, భూక్యా రాము, రాణి, షరీఫ్, మండల,పరిసర గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ భార్గవ్ ఆధ్వర్యంలో జానా, ఉత్తమ్‌ల బర్త్ డే వేడుకలు

**విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ**

మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గాంధీ పార్కు స్కూల్ లో మాజీ సీఎల్పీ నాయకులు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిల జన్మదినం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి స్కూలు పిల్లలకు సీడ్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి జేఏసీ చైర్మన్ గా జానారెడ్డి కృషి మరువలేనిదని అన్నారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కెప్టెన్ గాదేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య,కౌన్సిలర్లు మలగం రమేష్,ఉదయ్ భాస్కర్, సలీం,కాంగ్రెస్ నాయకులు ఖాదర్,సత్యం,గోవింద్ రెడ్డి, దుర్గారావు,అంజయ్య,అశోక్, కోల వెంకన్న, వినయ్, నరేష్,సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ



నడిగూడెం ,జూన్ 20, ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గురువారం ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఉన్న అనాథ శరణాలయం లో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుదీర్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి నీతి నిజాయితీగా అవినీతి మచ్చ లేకుండా నిస్వార్థంగా కోదాడ హుజూర్ నగర్ ప్రాంతానికి ప్రజలకు సేవ చేస్తూ ప్రజల గుండెల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చిరస్థాయిగా అభివృద్ధి ముద్ర వేస్తున్నారని రెండు నియోజకవర్గాల కు లక్షల కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడుపుతూ వారి జీవితాలను ప్రజాసేవకు అంకితం చేసి నిస్వార్థంగా పాలన చేస్తున్నారన్నారు.గడిచిన 10 సంవత్సరాల నుండి ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు తమ వంతుగా ప్రజలకు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంటే పంగు విజయ్, దున్న దినేష్, దున్న శ్రీకాంత్, విజయ్, దున్న శ్రీను, హైమద్, చారి, శ్రీను, గోపాల్, శ్రీను, రాజా, మహేష్, నాగరాజు,సతీష్ రియాజ్, మురళి, దేవ,భాను తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి: ఎల్ ఎన్ రాజు



మోతె జూన్ 20 (ప్రజాజ్యోతి): గురువారం మోతె మండల కేంద్రం లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వినతి పత్రం పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ ఎన్ రాజు అందజేసి మండలంలో ఉన్న తొమ్మిది ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్న సంగతి ఈ కోదాడ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులకు అందరికీ తెలిసిన విషయమే ముఖ్యంగా మోతే మండలం విద్యాభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థు లకు విద్య అందరి ద్రాక్ష లాగా మారిందని వారు తెలిపారు విద్య అభివృద్ధి చెందాలంటే ఈ మండలంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని విద్యాభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని పిడిఎస్యు రాష్ట్ర కమిటీగా డిమాండ్ చేస్తా ఉన్నాం అని పేర్కొన్నాడు

# మిర్యాలగూడకు సబ్ కలెక్టర్ నియామకం ఉద్యమ ఫలితమే

**- జిల్లా సాధన సమితి**



మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి ): పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన పట్టణాలకు జిల్లా సబ్ కలెక్టర్ల నియామకం చేయడం జరిగిందని, దానిలో మిర్యాలగూడ కోసం సబ్ కలెక్టర్ ను నియామకం చేయటం మిర్యాలగూడ జిల్లా కోసం తాము చేసిన పోరాట ఫలితమేనని జిల్లా సాధన సమితి స్టీరింగ్ నాయకులు మాలోథ్ దశరథ్ నాయక్, మారం శ్రీనివాస్,మాడుగుల శ్రీనివాస్,బెజ్జం సాయి లు అన్నారు. గురువారం సాయంత్రం మిర్యాలగూడలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సంవత్సరం పైగా ఉద్యమం చేసినట్లు చెప్పారు.

ఎన్నికల సమయంలో అన్ని జిల్లా ఏర్పాటు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చిందని,అందులో బాగంగా పరిపాలన సౌలభ్యం పేరుతో సబ్ కలెక్టర్ ను నియమించడం తో ప్రజలకు అన్నిరకాల సేవలు అందుబాటులోకీ వస్తాయని అన్నారు. సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అని సమస్యలు మిర్యాలగూడలోనే పరిష్కారం కావాలని కోరారు. సబ్ కలెక్టర్ నియామకం పట్ల మిర్యలగూడ జిల్లా సాధన సమితి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎండి షోయబ్, నల్లగంతుల నాగభూషణం, జయరాజు,సైదులు,మహేష్, తిరుపతయ్య, యాదగిరి,చంద్రశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జానా రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



కొండ మల్లేపల్లి, జూన్ 20, ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరు జానా రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమాన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీలు శంకర్ నాయక్, మాడుగుల యాదగిరి, మాజీ సర్పంచ్ కైక బద్దు నాయక్, మాజీ ఉప సర్పంచులు గంధం సురేష్, యెకుల సురేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మూడవత్ మంగ్య నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి, బొడిగా శంకర్, కోడిదల వెంకటయ్య, వరికుప్పల శ్రీను, తోటపల్లి వెంకటయ్య, బుడిదా మల్లేష్, వెంకట్ రెడ్డి, మోహన్ నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, సిద్ధు, జై శంకర్, శంకర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ్ జన్మదిన వేడుకలు



చింతలపాలెం జూన్ 20 (ప్రజా జ్యోతి) :- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని నిరూపించిన ఘనత ఒక ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాత్రమే చెందుతుందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తూ, అడిగిన వెంటనే మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల కోసం నిధులు మంజూరు చేశారని, చింతలపాలెం మండలంలోని ఆయకట్టు ప్రాంత రైతులకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందిస్తున్న అపర భగీరథుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్ జూన్ 20 ( ప్రజా జ్యోతి ) కంటి చూపు కోల్పోయిన అంకిరెడ్డి గూడెం ముద్దం యాదయ్య కు రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఛైర్మెన్ రావుల మాధవరెడ్డి చేయూతను అందించారు. ఈ మేరకు రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఛైర్మెన్ రావుల మాధవ రెడ్డి పంపిన రూ. 15 వెలను రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ కాయ్యుమ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నల్ల నరసింహ లు వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, తాజా మాజి సర్పంచ్ ముద్ధం సుమిత్ర-సత్తయ్య తో కలిసి గురువారం ముద్ధం యాదయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు యాట శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మని యాదయ్య గౌడ్,సూర్వి చిన్న రాములు,ముద్ధం రాకేష్,బొమ్మని సాయి రామ్ గౌడ్,బద్ధం చేతన్,బీమాగోని గణేష్,మెుడెపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సన్మానం

చౌటుప్పల్ జూన్ 20 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మున్సిపాలిటీలో గల మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఐ సెట్,బి.ఎడ్ ప్రవేశ ఫలితాలలో ప్రతిభ కనబర్చారు. గురువారం మాతృశ్రీ కళాశాల కాస్పాండెంట్ జి. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుసిరెడ్డి మహేందర్ రెడ్డిలు ఐ సెట్ పరీక్ష లో 85 వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని గుండు నిఖిత, బి.ఎడ్ ప్రవేశ ఫలితాలలో 282 వ ర్యాంక్ సాధించి సయ్యద్ అమీషా బేగం లను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భం గా కరస్పాండెంట్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నడిగూడెంలో ఘనంగా మంత్రి ఉత్తమ్ పుట్టినరోజు వేడుకలు



నడిగూడెం, జూన్ 20, ప్రజా జ్యోతి: మండలం కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన మంత్రి ఉత్తమ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపిపీ గుండు శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్, నాయకులు కాసాన్ వెంకన్న, నాగారపు రాము, కత్తి విజయ్, గుండు మహేందర్, కాసాని శివకృష్ణ,గుండు గోపి,దున్నా రాజు, కాసాని వెంకట్ నారాయణ, ఉప్పతల శ్రీనివాస్, ఎలకా శ్రీనివాస్ రెడ్డి , గుంజా ఎల్లయ్య, దున్న శ్రీకాంత్ గంటే పంగు విజయ్, దున్న దినేష్, తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

అనంతగిరి జూన్20( ప్రజా జ్యోతి): నీటి పారుదల %ు% పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, ఎంపీపీ చందూరి వెంకటేశ్వర్లు,మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు గుర్రం వెంకటరెడ్డి, బాబు నాయక్ ,వెనేపల్లి వెంకటేశ్వర్లు,బాపూజీ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, నాగుల్ మీరా,కుమ్మరి గురవయ్య,రాఘవరెడ్డి,మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్,హనుమంతు వెంకటయ్య,భూక్య రవి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెల్లూరి వినయ్, కిరణ్ రెడ్డి, వీరబాబు,సైదులు,ముస్కు మధు సూదన్ రెడ్డి, హటీయా నాయక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతినగర్‌కు బస్సు నడపాలంటూ డిఎంకు వినతి

మిర్యాలగూడ, జూన్ 20,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామారచర్ల మండలం కపూర్ తాండ,శాంతి నగర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడపాలంటూ గురువారం లంబాడి ఐక్య వేదిక అసెంబ్లీ కోఆర్డినేటర్ రుపావత్ సూర్య నాయక ఆధ్వర్యంలో గ్రామస్తులు మిర్యాలగూడ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్, ఆర్ ఐ భారతి బాయి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు గ్రామా పంచాయతీల ప్రజలు బస్సు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ ఇబ్బందులు పడుతున్నారని,అలాగే బడి పిల్లలకు సమయానికి బస్సు సౌకర్యంలేకపోవడం తో నానా తండాలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ప్రజల పరిస్థితిని అర్థం చేసుకొని గతంలో మాదిరిగానే బస్సును నడపాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు భగవాన్ నాయక్,పాండు నాయక్,విజయ్ కుమార్, ప్రసాద్ నాయక్,రాంబాబు నాయక్,బాల కృష్ణా నాయక్, సర్దార్ నాయక్,చందు నాయక్, రాజకుమార్ నాయక్,ఇస్లావత్ హున్య నాయక్, దశ్రు నాయక్, శివ నాయక్, ఈశ్వర్ నాయక్, శంకర్ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బాలాజీ నాయక్,కోట నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మండల ప్రజా పరిషత్

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి




మోతె జూన్ 20 (ప్రజాజ్యోతి) : మండల ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మండల ప్రజా పరిషత్ పనిచేస్తుందని అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం మోతె మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ నందు ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... మండల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్ని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని, గ్రామాలకు కావలసినవి మౌలిక సౌకర్యాలు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తెస్తే పరిష్కరించే విధంగా నేను బాధ్యత తీసుకుంటా అన్నారు. వివిధ శాఖల అధికారులతో రివ్యూ చేసి వారికి సూచనలు చేశారు. ఎక్కడ ఏ విధమైన సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, ఎంపీపీ ఆశ శ్రీకాంత్ రెడ్డి, ఆర్డిఓ వేణుమాధవ్, జడ్పిటిసి పుల్లారావు, తహసీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీవో హరి సింగ్, సూపర్డెంట్ వెంకటాచారి, ఆర్ఐ అజయ్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవి హత్య కేసులో 12 మంది రిమాండ్

పాలక వీడు, జూన్ 20(ప్రజా జ్యోతి ): మూసిఒడ్డు సింగారం గ్రామానికి చెందిన ఆరుట్ల చిరంజీవి తండ్రి సోమయ్య, వయస్సు 41 సం!! గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన రాయి అరుణ ను 2009 లో ప్రేమ వివాహం చేసుకున్నాడని, గత లాక్ డౌన్ నుండి చిరంజీవి ఏపని కి వెళ్లకపోవడం తో అరుణ ప్రయివేట్ స్కూల్ లో పనిచేస్తుండగా ఆమెపై అనుమానం తో వేధిస్తూ స్కూల్ మాన్పించిగా పెద్దల సమక్షంలో రాజీ పడినారని,తన భర్త పెట్టె బాదలు భరించలేక అరుణ తన ఇద్దరు పిల్లలతో గుడుగుంట్లపాలెం గ్రామం లోని తన తల్లగారింటి వద్ద గత రెండు నెలల నుండి నివాసం ఉంటున్నదిని తేది 17/18.06.2024 నాడు 1.30 గంటల సమయము లో చిరంజీవి అరుణ వద్దకు తన అత్తవారింటి కి గుడుగుంట్లపాలెం కు వెళ్ళి అరుణ మెడపై కత్తి పెట్టి చంపుతానని బెదిరించగ అరుణ ఆరవటము తో అరుణ తల్లి, బాబాయి లు చిన్నమ్మ లు చిరంజీవి ని తాడు తో కాళ్ళు చేతులు కట్టివేసి కర్రలు, రాళ్ళు, చేతులతో విచక్షణ రహితంగా కొట్టడం తో చని పోగా,తన అన్న నరేందర్ ఇచ్చిన ధరకాస్తు పై అరుణ, ఆమె బందువులపై కేసు నమోదు చేసిన హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్ పెక్టర్, జి.చరమంద రాజు విచారణ చేపట్టి, చిరంజీవి మరణానికి కారణమైన 12 మంది అయిన అతని భార్య అరుణ, అరుణ బందువులు రాయి జయరాజ్ (పెద్ద బాబాయి), రాయి ప్రతాప్(రెండో బాబాయి), రాయి చిన్న గోపి (చిన్న బాబాయి), రాయి రవి (జయరాజు కొడుకు), రాయి శాంతమ్మ( అరుణ తల్లి), రాయి లక్ష్మమ్మ(జయరాజు భార్య), రాయి ప్రమీల (ప్రతాప్ భార్య), రాయి సుజాత (గోపి భార్య), నూక బత్తిని బుచ్చమ్మ(సుజాత తల్లి), రాయి భవాని (శాంతమ్మ కోడలు), కలుకూరి వెంకన్న(దగ్గరి బంధువు) లను 20/6/2024 గురువారం రోజున అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్ సేవలు అందిస్తాం

## తమ ప్యానెల్‌కు ఓటేసి ఆశీర్వదించండి

## చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం



భూదాన్ పోచంపల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి): ది-పోచంపల్లి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తామని తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని అర్బన్ బ్యాంక్ ప్రస్తుత చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం ఓటర్లను అభ్యర్థించారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గురువారం రోజున అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ ప్యానెల్ సభ్యులతో కలిసి ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఓటర్ని కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని మరింత బ్యాంక్ ను అభివృద్ధి చేస్తం అన్నారు. ఈ కార్యక్రమంలో పానల్ సభ్యులు గుండు కావ్య మధు, చిక్క కృష్ణ, ఏలే సుధాకర్, కుడికాల బలరాం, పోవనపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిఐని సన్మానించిన స్కూల్ డ్రైవర్స్ యూనియన్



మిర్యాలగూడ జూన్ 20(ప్రజా జ్యోతి): మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (ఎం వి ఐ ) గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎల్. వీరస్వామి ని గురువారం నియోజకవర్గ స్కూల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా పాఠశాల వాహనాల డ్రైవర్లు తగు జాగ్రత్తతో వ్యవహరించి స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రుల మండలం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరాములు,గౌరవ అధ్యక్షులు మచ్చ సుమన్, ఉపాధ్యక్షుడు అలీముద్దీన్ కోశాధికారి శ్యామ్,ప్రచార కార్యదర్శి వెంకన్న,కమిటీ సభ్యులు,బీసం రాజు,గడ్డం రాములు,మమ్మద్ రఫీ బాబా, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, లక్ష్మీపతి, వెంకటరెడ్డి,శేఖర్ రెడ్డి,నరేష్,సురేష్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



మోతె జూన్ 21 (ప్రజాజ్యోతి): గురువారం మోతె మండల కేంద్రం లో జిల్లా పరిషత్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు, ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క ఉపేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న,మాజీ సర్పంచ్ గురజాల వెంకన్న, సామ వెంకట్ రెడ్డి,బొక్క వీరారెడ్డి, బొడ్డు సాలయ్య, అయితబోయిన వెంకన్న, కారింగుల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ అభిమానులు అన్నదాన కార్యక్రమం

గరిడేపల్లి జూన్ 20 (ప్రజా జ్యోతి): జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ విజయోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలో గల సాయిబాబా ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన పవన్ కళ్యాణ్ అభిమానులు నేరేడుచర్ల,గరిడేపల్లి రెండు మండలాల జనసైనికులు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో సహనం చాలా ముఖ్యమని తన పదేళ్ల ప్రస్థానంతో జనసేనాని నిరూపించారని,అసెంబ్లీలో అడుగుపెట్టాలనే తన కోరికను నెరవేర్చుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రవిబాబు, నేరేడుచర్ల జనసేన యువకులు కోమ్మరాజు శ్రీను,అనిల్ నాయుడు,చందు,సాయి చరణ్,సాయి,వాసు నాయుడు, ప్రసాద్,భాను,గరిడేపల్లి జనసేన యూత్ నరసింహ చారి,నరేష్,సతీష్, కరుణాకర్,శివ,అంజి, వీరబాబు మరియు భక్తులు పాల్గొన్నారు.

# 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను మింగించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర



నల్లగొండ జూన్ 20(ప్రజాజ్యోతి): ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను మింగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని గంధం వారి గూడెం లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల ఉండదని, అందువల్ల 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మందులు ముగించాలని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 19 సంవత్సరాల పిల్లలు 3,86,000 మంది ఉన్నారని, ఒకటి నుండి రెండు సంవత్సరాలలోపు పిల్లలకి సగం టాబ్లెట్, రెండు నుండి 19 సంవత్సరాల్లోపు పిల్లలకు ఒక టాబ్లెట్ ను మింగించాలని కోరారు. ఒకవేళ ఎవరైనా నులిపురుగుల నివారణ మందులను తీసుకోనట్లయితే ఈ నెల 27న నిర్వహించే మాపప్ కార్యక్రమంలో తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులను మింగించాలని కోరారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలు, ఐటిఐ, డిగ్రీ కళాశాలల్లో 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ వీటిని మింగించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగించడం వల్ల వారి ఆరోగ్యంగా బాగా ఉండటమే కాకుండా, సక్రమ ఎదుగుదలకు తోడ్పడుతుందని, అందువల్ల తల్లిదండ్రులు అందరు తప్పనిసరిగా 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను మింగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అభగోని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ జానయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎల్ వేణుగోపాల్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి అరుంధతి, జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య, రాములబండ వైద్యాధికారి అబ్దుల్ జమీర్, ప్రిన్సిపల్ లలిత కుమారి, డిపిఓ సిహెచ్ ఉమామహేశ్వరి, ఎన్హెచ్ఎం వైద్య ఆరోగ్యశాఖ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండల పరిధిలోని దుబ్బతండాలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి ఏటా అనవాయతిగా నిర్వహించే ఈ వేడుకలలో ఉభయ దేవేరులతో కూడిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర నాగు నాయక్,ధీరావత్ రవితేజ నాయక్,కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ఘనంగా వంగవీటి వెంకట గురుమూర్తి జన్మదిన వేడుకలు

మునగాల జూన్ 20 (ప్రజా జ్యోతి): వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి జన్మదిన సందర్బంగా మునగాల మండల గణపవరం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ ( ఆఫీస్ టేబుల్ , చైర్ ) మరియు విద్యార్థులకు నోట్ పుస్తకాలు , స్టేషనరీ అందించి మిఠాయిలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వాసవి క్లబ్ వారి సేవలు మరువలేవని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ పెద్దలు కొండపల్లి నరసింహరావు శుభాకాంక్షలు తెలియజేసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరం అని అన్నారు , విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి గ్రామానికి , తల్లి తండ్రులకు పేరు తెచ్చుకోవాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, వాసవి క్లబ్ వంగవవేటి వెంకట గురుమూర్తి , పి వి డి ప్రసాద్, జిల్లా వాసవి క్లబ్ జిగిని ప్రసాద్ , బెలిదీభరత్ , షేక్ రమేష్ ,చిల్లంచర్ల శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు తల్లాడ ఉపేందర్ అదేవిధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జననేత జానారెడ్డి జన్మదిన వేడుకలు





హాలియా,జూన్20(ప్రజా జ్యోతి) : మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు హాలియా పట్టణం ప్రధాన కూడలిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి తండ్రి జానారెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంటు సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జానారెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతున్ని ప్రార్థించారు. నాగార్జునసాగర్ ప్రాంత అభివృద్ధికి తండ్రి జానారెడ్డి బాటలో నడుస్తామని ఈ ప్రాంత అభివృద్ధి తన సోదరుడు జైవీర్ రెడ్డి తాను సమిష్టిగా కలిసి నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్ర భాగంలో నిలబెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, హాలియా మున్సిపల్ ఫోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, నిడమనూరు, పెద్దవూర జడ్పిటిసి లు నందికొండ రామేశ్వరి,అబ్బిడి కృష్ణారెడ్డి,జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు రావుల రాంబాబు, పొదిల కృష్ణ,కుందూరు రాజేందర్ రెడ్డి,,గడ్డం రమణయ్య,పాంపాటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

మునగాల జూన్ 20 (ప్రజా జ్యోతి)న్యూస్: రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు బరాఖత్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే సామేలు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజాభిమానం చూరగొన్న నేతగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. వారి పుట్టిన రోజు ను జిల్లా వ్యాప్తంగా పండుగల అభిమానులు జరుపుకోవడమే అందుకు నిదర్శనమని ఆయన కొనియాడారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం చంద్రారెడ్డి, రణబోతు రామిరెడ్డి, వీరారెడ్డి, ఇంద్రారెడ్డి, కనికి రెడ్డి, చేగొండి శ్రీనివాస్, రామారావు, మాదాసు నాగయ్య, బోలెద్దూ వెంకటేశ్వర్లు, రాంబాబు, గోపయ్య, వెంకన్న, నాగుల్ పాషా పలువురు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రలు పంపిణీ

## ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్



మునగాల జూన్ 20 (ప్రజా జ్యోతి)న్యూస్: పిల్లల పొట్టలో నులి పురుగులు చేరితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని.. వీటికి నివారణగా వైద్యుల సూచనల మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలు ఆల్బండోజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. వీటితో ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. అనంతరం పలువురు పిల్లలకు స్వయంగా మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భానుమతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన, అంగన్వాడి టీచర్లు షబానా, సునీత, ఆశ కార్యకర్తలు లక్ష్మి లింగమ్మ, సైదమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నులి పురుగుల మందుల పంపిణీ

మఠంపల్లి జూన్ 20 ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వ ర్యంలో నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంను గురుకుల పాఠశాలలో ఎంపీడీవో జానకి రాములు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నులిపురుగుల మందులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి భూక్యా సుధాకర్ నాయక్, ఎంపిటిసి కటికల ప్రభుదాస్, ఏఎన్ఎమ్ లు,ఆశా వర్కర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



మఠంపల్లి జూన్ 21(ప్రజాజ్యోతి : గురువారం మఠంపల్లి మండల కేంద్రంలో స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు,ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, పాలు అందజేశారు.అనంతరం పేదలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు,ఎంపీటీసీ కటికల ప్రభుదాస్,మఠంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శౌరి, మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృపానందం, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిమానులు రక్తదానం

మోతె జూన్ 20( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ...

మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి వీరాభిమానులు కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గునగంటి నాగరాజు గౌడ్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు అర్వపల్లి గణేష్ గౌడ్, తో పాటు 25 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయటం ఎంతో అభినందనీయమని రక్త దానం చేయడం అనేది మరి ఒక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళు అవుతారని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభినందించి, రక్తం దానం చేసిన వారికి రక్తదాన సర్టిఫికెట్స్ అందించారు.

### పరిపాలన సౌలభ్యం కోసం మిర్యాలగూడ, దేవరకొండలకు

# సబ్ కలెక్టర్ల నియామకం

### ఉత్తర్వులు జారీచేసిన సిఎస్

మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి): పరిపాలన సౌలభ్యం,ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ సబ్ డివిజన్లకు ప్రత్యేక సబ్ కలెక్టర్ల ను నియమిస్తూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15 సబ్ డివిజన్ కేంద్రాలలో సబ్ కలెక్టర్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా లో ఉట్నూర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారం,కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ,ఖమ్మం జిల్లాలో కల్లూరు, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్నగర్, మంచిర్యాల జిల్లాలో బెల్లంపల్లి,నాగర్ కర్నూలు జిల్లాలో అచ్చంపేట,నల్లగొండ జిల్లాలో దేవరకొండ, మిర్యాలగూడ,నిర్మల్ జిల్లాలో భైంసా,నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్, వికారాబాద్ జిల్లాలో తాండూర్ సబ్ డివిజన్ కేంద్రాలకు సబ్ కలెక్టర్లను నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి 11 జిల్లాలుగా ఉన్న తరుణం లో అప్పటి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం 23 జిల్లాలుగా ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాను నల్లగొండ,యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలుగా ఏర్పాటు చేసింది. ఏర్పడిన కొత్త జిల్లాలో ప్రత్యేక కలెక్టరేట్లు నిర్మించి అధికారుల నియామకం చేపట్టారు. కానీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలంటూ అప్పట్లోనే ఉద్యమం మొదలైనప్పటికీ ఆ గొంతు గా గట్టిగా వినిపించకపోవడంతో సూర్యాపేట ను జిల్లా కేంద్రంగా సూర్యాపేట జిల్లా ఏర్పాటు చేశారు. తిరిగి మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చేయాలంటూ గత సంవత్సర కాలంగా సాధన సమితి ఉద్యమాలు చేపట్టారు. నల్లగొండలో మిర్యాలగూడ,దేవరకొండ సబ్ డివిజన్లు జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతంలో ఉండటం, అతి పెద్ద సబ్ డివిజన్లు కావడంతో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా లో రెండు చోట్ల సబ్ కలెక్టర్లను నియమించినట్లు ప్రభుత్వం తెలిపింది. డివిజన్ కేంద్రాల్లో సబ్ కలెక్టర్ నియామకం జరిగితేపరిపాలన సౌలభ్యం జరగటమే గాక, ప్రజలకు ప్రభుత్వ సేవలు సునాయాసంగా అందే వీలుంటుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రత్యేక జిల్లా కావాలంటూ ఉద్యమాలు చేసిన నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

# బేకరీలలో నాణ్యతలేని ఫుడ్ అమ్మకాలు

**నిబంధనలకు విరుద్ధంగా**
**కల్తీ ఆహారం అమ్మకాలు**
**కల్తీ ఆహారం పదార్థాలు విక్రయాలు**
**చేపడితే కఠిన చర్యలు**
**ఫుడ్ సేఫ్టీ జిల్లా ఇంచార్జ్**
**అధికారి పి.స్వాతి**



హాలియా,జూన్20(ప్రజా జ్యోతి) : కల్తీ ఫుడ్ విక్రయిస్తున్న పలు బేకరీలపై జిల్లా ఇంచార్జ్ ఫుడ్ సేఫ్టీ అధికారి పి స్వాతి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. గురువారం హాలియా పట్టణంలోని పలు బేకరీలో నకిలీ కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తుండడంతో గతవారం పట్టణంలోని ఓ బేకరీలో కుళ్లి పోయిన పదార్థాల నుంచి జ్యూస్ తయారు చేసి నిర్వాహకులు విక్రయించడంతో కస్టమర్లకు ఫుడ్ పాయిజన్ కావడంతో నిర్వాహకులతో వాగ్వివాదం జరిగి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో గురువారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని పి.స్వాతి హాలియా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మున్వర్ అలీ తో కలిసి పలు బేకరీలపై రైడింగ్ నిర్వహించారు.ఈ రైడింగ్ లో బేకరీలలో0 ఉన్న పదార్థాలలో ముమ్మరంగా తనిఖీ నిర్వహించి అపరిశుభ్రంగా ఉన్న గదులను పరిశీలించి ఓ బేకరీ యజమానికి రూ.15వేల రూపాయలు జరిమానా విధించారు. పలు బేకరీలలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి అనుమానిత ఆహార పదార్థాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాద్ ఫుడ్ ల్యాబ్ కు పంపించారు.పరీక్షలలో కల్తీ పదార్థాలు అని నిర్ధారణ జరిగితే కఠిన చర్యలు ఉంటాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి బేకరీ యజమానులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు చేపటి నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కల్తీ ఆహారం విక్రయించి ప్రజల యొక్క ఆరోగ్యాలతో చెల గాటం ఆడినట్లయితే ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్యంగా బేకరీలు,మిఠాయి దుకాణ దారు లు కల్తీ లేని ఆహారాన్ని విక్రయించాలని సూచించారు.కుళ్లిపోయిన, పాడైపోయిన ఆహార పదార్థాలు కనిపించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీంతోపాటు పట్టణంలో గల బీసీ హాస్టల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి వంట గదులను, స్టోర్ రూం లో పరిశుభ్రతను పాటించాలని హాస్టల్ వార్డెన్స్ కి సూచించారు. హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు.



